క్లుప్తంగా

ఆలయాల నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం



ఆత్మకూర్: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ, కర్రెమ్మ, లింగమయ్య, కోటమైసమ్మ, కట్టమైసమ్మ, భూలక్ష్మమ్మ, బొడ్రాళ్లు ఆలయాల నిర్మాణాల కోసం శుక్రవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ దంపతులు రూ.3 లక్షల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఆలయాల నిర్మాణానికి, ప్రతిష్ఠాపనోత్సవానికి రూ.3 కోట్లకు పైగా ఖర్చు అవుతుందని, భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, నిర్వాహకులు అశ్విన్‌కుమార్, ఆనంద్, కొండాపురంరాము, మణివర్ధన్‌రెడ్డి, ఎస్టీడీ శ్రీను, శివానంద్, రమాకాంత్, నాగేష్, వెంకటేష్, యాదగిరిశెట్టి, బాలకృష్ణ, రఘు, సూరి, అశోక్, కృష్ణయ్య, రవీందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

పాట సీడీ ఆవిష్కరణ

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ, కర్రెమ్మ, లింగమయ్య, కోటమైసమ్మ, కట్టమైసమ్మ, భూలక్ష్మమ్మ, బొడ్రాళ్లు ఆలయాల ప్రతిష్ఠామహోత్సవం సందర్భంగా రచయిత ఎంగల్ రజనీకాంత్ నిర్మించిన పాట సీడీని స్థానిక ఎంవీ రామన్ ఆడిటోరియంలో మాజీ ఎంపీపీ డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అశ్విన్‌కుమార్, ఆనంద్, కొండాపురంరాము, మణివర్ధన్‌రెడ్డి, ఎస్టీడీశ్రీను, శివానంద్, రమాకాంత్, నాగేష్, వెంకటేష్, యాదగిరిశెట్టి, బాలకృష్ణ, రఘు, సూరి, అశోక్, కృష్ణయ్య, రవీందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నిర్మూలిద్దాం



ఆత్మకూర్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, బాలలను చదువుకోనిద్దామని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ స్వరూప అన్నారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అమరచింత మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాల నిషేధ చట్టం 2006, పోక్సో చట్టం 2012, బాల కార్మికుల నిషేధ చట్టం, దత్తత ప్రక్రియ, బాలరక్షక్ భవన్, అనాథల సేవలు, చైల్డ్‌హెల్ప్‌లైన్, టోల్‌ఫ్రీ నంబర్ 1098, 181, 100 గురించి క్లుప్తంగా వివరించారు.

సామాజిక తనిఖీని పకడ్బందీగా నిర్వహించాలి

చిన్నంబావి: 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించే సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ రమణరావు అన్నారు. ఆయన మండలకేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందితో కలిసి సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే సామాజిక తనిఖీ సజావుగా సాగేలా ప్రతి ఒక్కరూ సహకరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పీ రమేష్, డీఆర్పీ, ఎంపీఓ శేకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



కొత్తకోట: మండల కేంద్రంలోని విత్తన దుకాణాల్లో శుక్రవారం ఏడీఏ దామోదర్‌గౌడ్, ఏఓ జాస్మిన్ తనిఖీలు నిర్వహించారు. ప్రతి దుకాణంలోని విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులను పరిశీలించారు. విత్తన దుకాణ యజమానులతో ఉండే స్టాక్ రిజిస్టర్లను కంప్యూటర్‌లోని డాటాను, ఇన్‌వాయిస్ బిల్లులను తదితర వాటిని పరిశీలించారు. అదేవిధంగా విత్తనం కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలని ఆదేశించారు.

గోపాల్‌పేట: నకిలీ విత్తనాలు అమ్మితే ఫర్టిలైజర్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ కరుణశ్రీ అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక ఎస్‌ఐ నరేష్‌కుమార్‌తో కలిసి మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రం, లక్ష్మీనరసింహ, శ్రీసాయి ఫర్టిలైజర్స్, వాసవి ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాపు యజమానులు గడువు తీరిన రసాయనిక మందులను రైతులకు విక్రయించొద్దని సూచించారు.



దంతనూరులో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.సాయినాథ్‌రెడ్డి



పాన్‌గల్‌లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న సిబ్బంది



తూంకుంటలో..

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

సాక్షి, నెట్‌వర్క్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అధికారులు, వైద్య సిబ్బంది అన్నారు. శుక్రవారం ఫ్రైడే–డ్రైడే భాగంగా జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీలు, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిల్వ నీటిలో దోమలు చేరి ప్రమాదకర డెంగీ, మలేరియా, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. మూడు నాలుగు రోజులకు ఒకసారి సంపుల్లో నిల్వ నీటిని పారబోసి కొత్త నీరు పట్టుకోవాలని సూచించారు. డ్రెయినేజీల్లో ఆయిల్ బాల్స్ వేశారు.

➯ ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని కమిషనర్ శశిధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపాలిటీ ట్రాక్టర్‌కు అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం కుక్క కాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నివారణపై అవగాహన కల్పించారు.

➯ అమరచింత మున్సిపాలిటీలోని 4వ వార్డులో డాక్టర్ రూపశ్రీ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మురుగు కాల్వలలో దోమలు వ్యాప్తి చెందకుండా మందులు పిచికారీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

➯ పాన్‌గల్‌లో పాటు అన్నారం గ్రామంలో ఎంపీడీఓ గోవింద్‌రావు, పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిల్వ నీటిలో, గుంతల్లో లార్వ క్రిమిసంహారిణి అబ్బేట్ ద్రావణం, బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారీ చేయించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రామయ్య, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులు మైథిలీ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

➯ గోపాల్‌పేట మండలంలోని బుద్దారంలో ఏఎన్‌ఎంలు మమత, పద్మ పర్యటించి కాలనీల్లోని ఇళ్ల సమీపంలో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. దోమలు ప్రబలకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు ఇందిర, అంజనమ్మ, వనజ, అరుణ, పద్మ పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శశిధర్

➯ చిన్నంబావి మండలంలోని వెలగొండలో ఎంపీడీఓ రమణరావు పర్యటించి ప్రజలకు పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.

➯ మదనాపురం మండలంలోని దంతనూరులో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్‌రెడ్డి పర్యటించి దోమల ద్వారా వ్యాప్తి చెందే రోగాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా.పరిమళ, వైద్య అధికారి డా.భవానీ, ఎంపీఓ హుసేనప్ప, ఏఎన్‌ఎం చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

➯ వీపనగండ్ల మండల కేంద్రంలో వైద్యాధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

➯ కొత్తకోట పట్టణంలోని 2, 4వ వార్డుల్లో మున్సిపల్ సిబ్బందితో కలిసి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు డ్రైడే ను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఇళ్ల వద్ద గల హౌజ్‌లో నిల్వ ఉన్న నీటిని పారబోయడంతో పాటు పలు సూచనలు చేశారు. వ్యాపారులు, ప్రజలు చెత్తను డ్రెయినేజీల్లో వేయకుండా మున్సిపల్ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందించాలని కమిషనర్ సైదయ్య సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఇన్యూమరేటర్ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ప్రణయ్, సాగర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆర్పీలు లావణ్య, స్వప్న, జలజ, లక్ష్మి, పద్మ, సుజాత తదితరులు ఉన్నారు.



వెలగొండలో..



కొత్తకోట డ్రై డేలో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాసులు



బుద్దారంలో..



అన్నారంలో..



అమరచింతలో..

యోగాతో బహుళ ప్రయోజనాలు



యోగాపై అవగాహన కల్పిస్తున్న శిక్షకులు

కొత్తకోట: జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి దృష్టిలో పెట్టుకొని యువతలో యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి శుక్రవారం ఆయుష్ డిపార్ట్‌మెంట్ మెడికల్ అధికారిణి మంజుశ్రీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ నెల 27వ తేదీ నుంచి జూన్ 21 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన మంత్రిత్వ ఆయుష్ విభాగం ఆదేశాల మేరకు యోగాతో కలిగే లాభాల గురించి వివరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేల ఏళ్ల నుంచి మన పూర్వీకులు యోగా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించారని తెలిపారు. కార్యక్రమంలో యోగా శిక్షకురాలు త్రివేణి యోగ ఆసనాలను వేయించి వాటి యొక్క లాభాలను యువతకు వివరించారు.

‘ఉపాధి’ కూలి చెల్లించాలి

వనపర్తి రూరల్: ఉపాధి కూలీలకు 8 వారాలుగా బకాయి డబ్బులు చెల్లించాలని శుక్రవారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలు, మేట్లతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఏపీడీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిటెంట్లుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఉపాధి కూలీలకు పని ముట్లకు డబ్బులు వచ్చేవని, ఇప్పుడు అవి కూడా లేవన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, అజయ్, ముత్యాలు, దేవన్న, వెంకటస్వామి, నిరంజన్, మదిలేటి, శంకర్, శంకరయ్య, లలితమ్మ, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

‘జీవితాన్ని అందంగా మలుచుకోవాలి’



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

వనపర్తిటౌన్: విద్యార్థులు అందమైన చేతిరాతలా తమ జీవిత రాతను అందంగా మలుచుకోవాలని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రేడియంట్ హై స్కూల్‌లో జరిగిన చేతిరాత శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మన చేతి రాత భవిష్యత్‌ను తీర్చిదిద్దుతుందని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే చేతి రాతను అందంగా మలుచుకోవాలని సూచించారు. అంతకుముందు న్యూ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరంలో మంచి చేతి రాతను సాధన చేసిన సన, రింష, దీక్షల, గురువు తరుణ్‌కుమార్ ను సాహితీవేత్తలు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా శిక్షణ శిబిరంలో పాల్గొన్న 70 మంది విద్యార్థులకు నిర్వాహకులు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీసీఈబీ జిల్లా సెక్రెటరీ సూర చంద్రశేఖర్, రాములుయాదవ్, బైరోజు చంద్రశేఖర్, రమేష్, కృష్ణవేణి, నిఖిత, నుస్రత్ తదితరులు పాల్గొన్నారు.

రైతువేదికలో కంప్యూటర్ చోరీ



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని రైతువేదికలోని కంప్యూటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, మండల వ్యవసాయ అధికారి కథనం ప్రకారం.. స్థానిక రైతువేదికలో రైతులకు వ్యవసాయంలో మెలకువలు, శాస్త్రజ్ఞులతో సలహాలు ఇప్పించేందు ప్రభుత్వం వీసీ సెట్‌ను మంజూరు చేసింది. వనపర్తికి చెందిన బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ మాధవరావుపల్లి సునీత ఈ నెల 10న రైతువేదికలో వీసీ సెట్ ను బిగించి 28న ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల సమయంలో వాచ్‌మెన్ రైతువేదికను తెరిచి చూడగా అక్కడ ఉన్న వీసీ యూనిట్‌లోని సీపీయూ, మానిటర్, కీబోర్డు తదితర వస్తువులు కనిపించలేదు. విషయాన్ని వాచ్‌మెన్ వ్యవసాయ అధికారులకు తెలియజేయడంతో మేనేజర్ సునీత వ్యవసాయ అధికారి మల్లయ్యతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్‌ఐ సురేష్‌గౌడ్ ఘటన స్థలాన్ని పరిశీలించి, క్లూస్‌టీంతో ఫింగర్ ప్రింట్స్, ఆనవాళ్లు సేకరించారు.

ఇసుక ట్రాక్టర్, దోజర్ పట్టివేత

వీపనగండ్ల: మండలంలోని తూంకుంట వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా శుక్రవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్, డోజర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్ తెలిపారు. తూంకుంట గ్రామానికి చెందిన పెద్దరాంబాబు ట్రాక్టర్, సాయిరాంకు చెందిన డోజర్ ద్వారా ఇసుక రీచ్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు దాడులు చేశారు. వాగులో పట్టుబడిన ట్రాక్టర్, డోజర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు వారు తెలిపారు. ఇదే వాగులో ఖాళీ ట్రాలీలతో మరో 9 ట్రాక్టర్లు కనిపించగా నిబంధనల మేరకు ట్రాక్టర్ యజమానులు సరైన లైసెన్స్ కాగితాలను చూపించకపోవడంతో వాటికి జరిమానా వేసినట్లు ఆయన తెలిపారు.

చెత్త కుప్పలు తొలగించరా..

పాన్‌గల్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఒక పక్క అధికారులు చెబుతున్నా మరో పక్క క్షేత్రస్థాయిలో మాత్రం పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య నివారణ చర్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల వెనుక భాగం కాలనీలో మురుగు కాల్వలను శుభ్రం చేసి చెత్తను ఎత్తి కుప్పలు పోసి ఐదు రోజులు అవుతున్నా.. వాటిని ఎత్తకపోవడంతో ఆయా చెత్త కుప్పలోని చెత్త మళ్లీ డ్రెయినేజీలో పడుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది స్పందించి చెత్త కుప్పలను తొలగించి కాలనీలో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



పాన్‌గల్ కాలనీలో తొలగించని చెత్త కుప్పలు

చదువుతో పాటు కంప్యూటర్ శిక్షణ ముఖ్యం

ఆత్మకూర్: విద్యార్థులకు చదువుతో పాటు కంప్యూటర్ శిక్షణ పొందడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమీషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి అన్నారు. స్వామివివేకనంద సేవాసమితి ఆత్మకూర్, వాగ్దేవీ జూనియర్ కళాశాల, వనపర్తి వారి ఆధ్వర్యంలో స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ శుక్రవారం ముగిసింది. వేసవి సెలవుల్లో నెల రోజుల పాటు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సీతమ్మ సర్టిఫికెట్లను అందజేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు స్వప్న, బాలు, సంతోష్, మ్యాడం శ్రీను ను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ కొండాపురం బాలరాజు, గాలిపంపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న సీతాదయాకర్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

పాన్‌గల్: మెరుగైన విద్య కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని పాన్‌గల్ పీఎస్ ప్రిన్సిపాల్ పద్మ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాన్‌గల్‌లోని పలు వీధుల్లో పర్యటించి బడిఈడు పిల్లల తల్లిదండ్రులతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రస్తుత విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై బడుల బలోపేతం, విద్యార్థుల సంఖ్య పెంపునకు తోడ్పాటునందించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల పాఠశాలల్లో బడిబాటపై ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

వీపనగండ్ల: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు సమకూరుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను స్వచ్ఛందంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులతో కలిపి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, రాధాకృష్ణ, బాలీశ్వర్, కుర్మయ్య, శరత్, వెంకటేష్, మురళీ, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వీపనగండ్ల బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు



పాన్‌గల్‌లో..

రైతుల సంక్షేమానికే ‘సింగిల్‌విండో’లు

కొత్తకోట రూరల్: రైతుల సంక్షేమానికి, వారికి సేవ చేసేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కట్టుబడి ఉన్నాయని రిజిస్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా కొత్తకోట సింగిల్ విండో కార్యాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విండోలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు వ్యాపారాలు నిర్వహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతను అందిస్తున్నాయన్నారు. కొత్తకోట విండోకు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌ను కేటాయించిందని తెలిపారు. ప్రతి ఏడాది సంస్థకు కేంద్రం నుంచి రూ.6లక్షలు వస్తాయని, దీనిని మూడేళ్లపాటు కొనసాగించనున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి రైతు ఇందులో సభ్యత్వం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్లు మహబూబ్ అలీ, బిక్యానాయక్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్, సీఈఓ బాలరాజుచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిజిస్టర్ శ్రీనివాసులు

మహా తపస్వి భగీరథుడు

వనపర్తి టౌన్: గంగాదేవిని దివి నుంచి భువికి దింపిన మహాతపస్వి భగీరథుడని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో నూతన ఏర్పాటు చేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగీరథుడి సహనం, పట్టుదల మనందరిలో ఉండాలని, తలపెట్టే పని పూర్తయ్యే వరకు శ్రమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని, అందులో సగరులకు సైతం రాజకీయ పరమైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయం చైర్మన్ గోవర్ధన్‌సాగర్, సగర సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భగీరథుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

పంటల సాగుపై రైతులకు అవగాహన

వనపర్తి రూరల్: మండలంలోని సవాయిగుడెం రైతువేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేతలు అనే కార్యక్రమంలో భాగంగా పాలెం వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ అర్చన, నరేందర్ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువులు, యూరియా వాడకం, పంట మార్పిడి, సాగునీరు పొదుపు, నాణ్యమైన విత్తనాల ఎంపికపై క్లస్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా వరి, ఇతర పంటల కోతల అనంతరం కొయ్యలను తగలబెట్టడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. భూమిలో సారం పెంచేందుకు పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి, పూత దశలో కలియదున్నాలన్నారు. దీనివల్ల భూసారం దెబ్బ తినకుండా ఉంటుందని తెలిపారు. ఉద్యాన అధికారి కేతన్ మాట్లాడుతూ ఆయిల్‌పాం తోటలతో పాటు ఆహార పంటలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ యుగేందర్, విండో డైరెక్టర్ సమరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



సవాయిగూడెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

నేడు శాస్త్రవేత్తలతో అవగాహన

వీపనగండ్ల: మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలతో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించనున్నట్లు మండల వ్యవసాయాధికారి డాకేశ్వర్‌గౌడ్ తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

వీపనగండ్ల: మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన చెక్కులను జూపల్లి అరుణ్‌కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీరయ్యాయాదవ్, నారాయణరెడ్డి, గంగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, భరత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.